# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 226

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | మంగళవారం 11 ఫిబ్రవరి 2025 | పేజీలు 7


Twist

నామినేషన్ దాఖలు చివరి రోజున అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ టికెట్ ఆశించిన ప్రసన్న హరికృష్ణ గౌడ్ బహుజన సమాజ్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేయగా . బీఆర్ఎస్ టికెట్ ఆశించిన మాజీ మేయర్, సీనియర్ నేత సర్దార్ రవీందర్ సింగ్ ఆ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండటంతో ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ పక్షాన నామినేషన్ దాఖలు చేసి పోటీలో ఉండటం ఖాయమని తేల్చారు.





- అట్టహాసంగా నరేందర్ రెడ్డి నామినేషన్
- భారీగా తరలివచ్చిన గ్రాడ్యుయేట్లు
- హాజరైన పీసీసీ చీఫ్ మహేశ్, మంత్రులు
- శ్రేణుల్లో నూతనోత్సాహం

”2

కరీంనగరం జనజాతరగా మారింది. కాంగ్రెస్ పార్టీ జెండాలతో రెపరెపలాడింది. తరలివచ్చిన ముఖ్య నేతల హడావుడితో సందడిగా మారింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఎస్సారార్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు సాగిన ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు, నరేందర్ రెడ్డి మద్దతుదారులు హల్ చల్ చేశారు. జై కాంగ్రెస్ ... జై జై కాంగ్రెస్ నినాదాలు మిన్నంటాయి. మిట్టమధ్యాహ్నమైనా కూడా కాంగ్రెస్ అభిమానులు జోష్ ఏ మాత్రం తగ్గకుండా ఆద్యంతం ర్యాలీలో పాల్గొన్నారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు నామినేషన్ ఘట్టానికి తరలిరావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం తొణికిసలాడుతోంది.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

# కాంగ్రెస్ జనజాతర








# కాంగ్రెస్ జనజాతర

- అట్టహాసంగా నరేందర్ రెడ్డి నామినేషన్
- భారీగా తరలివచ్చిన గ్రాడ్యుయేట్లు
- హాజరైన పీసీసీ చీఫ్ మహేశ్, మంత్రులు
- శ్రేణుల్లో నూతనోత్సాహం



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
కరీంనగరం జనజాతరగా మారింది. కాంగ్రెస్ పార్టీ జెండాలతో రెపరెపలాడింది. తరలివచ్చిన ముఖ్య నేతల హడావుడితో సందడిగా మారింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఎస్సారార్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు సాగిన ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు, నరేందర్ రెడ్డి మద్దతుదారులు హల్ చల్ చేశారు. జై కాంగ్రెస్ ... జై జై కాంగ్రెస్ నినాదాలు మిన్నంటాయి. మిట్టమధ్యాహ్నమైనా కూడా కాంగ్రెస్ అభిమానులు జోష్ ఏ మాత్రం తగ్గకుండా ఆద్యంతం ర్యాలీలో పాల్గొన్నారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు నామినేషన్ ఘట్టానికి తరలిరావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం తొణికిసలాడుతోంది.

కరీంనగర్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి సోమవారం అట్టహాసంగా తన నామినేషన్ దాఖలు చేశారు. నాలుగు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన నరేందర్ రెడ్డి సోమవారం పెద్ద ఎత్తున జనసమీకరణ జరిపి బలప్రదర్శన చేశారు. నామినేషన్లకు చివరి రోజు కావడంతో కలెక్టరేట్ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. ఉత్తర తెలంగాణలో పలు విద్యాసంస్థలను నెలకొల్పి తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నరేందర్ రెడ్డి అన్ని వర్గాల మద్దతును కూడగట్టుకొని నామినేషన్ దాఖలు ప్రక్రియను దిగ్విజయవంతంగా పూర్తి చేయగలిగారు. అధికార పార్టీ కావడం.. ఎమ్మెల్సీ పరిధిలో మంత్రులు, ప్రజాప్రతినిధులు అధికంగా ఉండటం నరేందర్ రెడ్డికి కలిసి వచ్చింది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలందరూ పెద్ద ఎత్తున తరలిరావడంతో రోడ్లన్నీ కాంగ్రెస్ శ్రేణులతో కిటకిటలాడాయి. ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. మహిళల కోలాటాలు, డప్పుచప్పుళ్లు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాల నడుమ ర్యాలీ ఆద్యంతం ఉత్సాహంగా కొనసాగింది.తెలంగాణ చౌక్ వద్ద ముఖ్య నేతలు ప్రసంగించారు. అనంతరం ర్యాలీ కలెక్టరేట్ వరకు కొనసాగిన తర్వాత ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి తన నామినేషన్ దాఖలు చేశారు.

## ఏడాదిలో 55 వేల ఉద్యోగాలిచ్చాం: ఉత్తమ్‌కుమార్

అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని జిల్లా ఇన్ చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. రానున్న రోజుల్లో మరో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేందుకు రంగం సిద్ధమవుతోందని.. గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ ఎంతో మేలు చేసిందని గుర్తు పెట్టుకోవాలని కోరారు. నాలుగు జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి గడగడలాడించారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.

## జ్ఞానికి అజ్ఞానికి జరుగుతున్న పోటీ: పొన్నం

ఎమ్మెల్సీ ఎన్నికలు జ్ఞానికి అజ్ఞానికి జరుగుతున్న పోటీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. పట్టభద్రుల విద్యావ్యవస్థను మార్పు చేస్తున్నామని... గ్రాడ్యుయేట్లు సహకరించాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్



అర్బన్ నక్సలైట్ల ను ప్రోత్సహిస్తుందంటూ బీజేపీ చేసిన ఆరోపణలను తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామిక పార్టీ అని గుర్తుచేశారు. మతతత్వ బీజేపీని ఓడించాలని కోరారు.

## విద్యావ్యవస్థలో సమూల మార్పులు: దుద్దిళ్ళ

విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన విద్యావ్యవస్థను తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు పట్టభద్రులు సహకరించాలని ఆయన కోరారు. ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని.. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టామని.. స్కిల్ డెవలప్ మెంట్ కు ప్రాధాన్యతనిస్తూ ప్రతీ ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన వివరించారు.



## బీజేపీ, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్

- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లోపాయికార ఒప్పందం కుదుర్చుకున్నారని.. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అం దుకే ఇక్కడ బీఆర్ఎస్ పోటీకి అభ్యర్థిని నిలబెట్టలేకపో యిందని ధ్వజమెత్తారు. అన్నీ కోణాల్లో నుంచి పరిశీ లించి సత్తా ఉన్న నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేశామని తెలిపారు. నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు అండగా నిలుస్తోందని తెలిపా రు. కాంగ్రెస్ అంటేనే కమిట్మెంట్ పార్టీ అని కొనియాడారు. కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలిస్తే... సీఎం రేవంత్ రెడ్డి నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ రాష్ట్రానికి రూపాయి కూడా తీసుకు రాలేదని ఆరోపించారు. బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై నలుగురు ఎంపీలు సమాధానం చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.

## జీవన్ రెడ్డి స్ఫూర్తిగా పనిచేస్తా: నరేందర్ రెడ్డి

సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన రోల్ మోడల్ అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో పని చేస్తానని స్పష్టం చేశారు. తన విజయాన్ని కాంగ్రెస్ పార్టీకి గిఫ్ట్ గా అందిస్తానని అన్నారు. సింగరేణి లో మైనింగ్, ఆదిలాబాద్ లో గిరిజన యూనివర్సిటీ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పిస్తానని చెప్పారు. 1995లో నెల రోజుల పాటు ప్రభుత్వ ఉద్యోగం చేసినా .. ప్రైవేటు ట్యూటోరియల్ చేస్తూ రెండింటికీ న్యాయం చేయలేనని రాజీనామా చేశానని.. అందరి సహకారంతో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చానన్నారు. ఇంతకాలం విద్యావ్యాప్తికి కృషి చేసిన తాను గ్రాడ్యుయేట్ల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తానని హామి ఇచ్చారు.





# 100కు చేరిన నామినేషన్లు..



- చివరి రోజున పోటెత్తిన అభ్యర్థులు
- పార్టీలు, ఇండిపెండెంట్ల హడావుడి
- కిక్కిరిసిన కలెక్టరేట్ రోడ్డు...
- భారీ పోలీసు బందోబస్తు...

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల పర్వం సోమవారం సాయంత్రం ముగిసింది. గడువు ముగిసేసరికి గ్రాడ్యుయేట్ స్థానానికి సరిగ్గా 100 నామినేషన్లు దాఖలు కాగా.. టీచర్స్ స్థానానికి 17 నామినేషన్లు దాఖలయ్యాయి. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లను స్వీకరించారు. ఉదయం నుంచి సాయంత్రం గడువు ముగిసే వరకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగుతూనే ఉన్నది. చివరి రోజైన సోమవారం ఒక్క రోజే గ్రాడ్యుయేట్ స్థానానికి 51 నామినేషన్లు దాఖలయ్యాయి. టీచర్స్ స్థానానికి8 నామినేషన్లు దాఖలయ్యాయి. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధి నుంచి పెద్ద ఎత్తున అభ్యర్థులు, వారి మద్దతుదారులు, అనుచరులు వాహనాల్లో తరలిరావడంతో కలెక్టరేట్ పరిసరాలన్నీ కూడా కిక్కిరిసిపోయాయి. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా బారికేడ్లతో రోడ్ల గుండా రాకపోకలను నియంత్రించినా .. పెద్ద సంఖ్యలో నేతల రాకపోకలతో కలెక్టరేట్ పరిసరాలన్నీ కూడా సందడిగా మారాయి.



**చివరి రోజున దాఖలైన నామినేషన్లు...**

నామినేషన్ల పర్వం చివరి రోజు సోమవారం 51 మంది గ్రాడ్యుయేట్ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. అందులో కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, ట్రస్మా నేత యాదగిరి శేఖర్ రావు అవినాష్ జాదవ్, దుప్యా తండా సిరిపల్లి నిర్మల్ గ్రాడ్యుయేట్, ఫరూక్ బేగ్, బోధన్ నిజామాబాద్, గ్రాడ్యుయేట్స్, ధీటి సుధాకర్ రావు, కోతిరంపూర్ కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ మంద జ్యోతి, సిద్దిపేట, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేశారు.సత్యరాజ్ లింగాపూర్ ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్స్ యాటకారి సాయన్న నర్సాపూర్ నిర్మల్ టీచర్స్, డాక్టర్ సుంకిసాని రాజసుమన్ రావు జగిత్యాల గ్రాడ్యుయేట్స్ బి విజయకుమార్ మంచిర్యాల గ్రాడ్యుయేట్స్ కద్భ శంకర్ రావు, పటాన్చెరువు గ్రాడ్యుయేట్స్ ప్రజ్ఞ కుమార్ రత్నజాడ్ ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్స్ పోకల నాగయ్య గోదావరిఖని రామగుండం గ్రాడ్యుయేట్స్, లైశెట్టి హరికృష్ణ, కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ అస్తపురం శ్రీకాంత్ రేకుర్తి కరీంనగర్ గ్రాడ్యుయేట్, మచ్చ శ్రీనివాస్ దుబ్బాక సిద్దిపేట గ్రాడ్యుయేట్స్, బొల్లి సుభాష్ భీమదేవరపల్లి హనుమకొండ గ్రాడ్యుయేట్స్, సిలివేరి ఇంద్ర గౌడ్, పాములపర్తి సిద్దిపేట గ్రాడ్యుయేట్స్,మాచర్ల గిరిధర్, సంగారెడ్డి గ్రాడ్యుయేట్స్,లింగాల శ్రీనివాస్ చేవెళ్ల రంగారెడ్డి నేదునూరి జీవన్, ఖానాపూర్ నిర్మల్ గ్రాడ్యుయేట్స్,గంట చరితారావు, మోర్తాడ్ నిజామాబాద్, గ్రాడ్యుయేట్, మదనం మాధవి ఆర్మూర్ నిజామాబాద్ గ్రాడ్యుయేట్స్, జక్కు మల్లారెడ్డి సిద్దిపేట టీచర్స్, జక్కనపల్లి గణేష్ కరీంనగర్ గ్రాడ్యుయేట్స్, పులగం దేవిదాస్ నిజామాబాద్ గ్రాడ్యుయేట్స్, బండి శ్రీనివాస్ కరీంనగర్ గ్రాడ్యుయేట్స్, గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్, సిద్దిపేట గ్రాడ్యుయేట్, కృష్ణపల్లి రాజేషుడు, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి, ముల్యా సంజీవులు, బోరుగి, కంటి, సంగారెడ్డి గ్రాడ్యుయేట్స్రాథోడ్ రవీందర్ నాయక్ విజయపురి కాలనీ ఉప్పల్ హైదరాబాద్ గ్రాడ్యుయేట్స్కంటి సాయన్న, దమ్మైగూడ హైదరాబాద్, టీచర్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ రఘోత్తంరెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేశారు.

## ర్యాలీతో రవీందర్ సింగ్ నామినేషన్..

కరీంనగర్ మాజీ మేయర్, బీఆర్ఎస్ నేత సర్దార్ రవీందర్ సింగ్ అట్టహాసంగా తన నామినేషన్ దాఖలు చేశారు. నగరంలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన గంజ్ వరసిద్ది వినాయక టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నగర వీధుల గుండా కలెక్టరేట్ వరకు తన అనుచరులు, మద్దతుదారులతో భారీ ర్యాలీ నిర్వహించుకుంటూ కలెక్టరేట్ కు చేరుకున్నారు. డప్పు చప్పుళ్ళు, అభిమానుల నృత్యాలు, కోలాహలం నడుమ రవీందర్ సింగ్ ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా అభ్యర్థిత్వం ప్రకటించినా పలువురు బీఆర్ఎస్ నేతలు ఆయనకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రవీందర్ సింగ్ ఎన్నికల బరిలో నిలిచేందుకు మొగ్గు చూపుతూ అట్టహాసంగా ర్యాలీ నిర్వహించారు.



## మీలో ఒక్కడిగా ఆశీర్వదించండి..

- విద్యావ్యవస్థ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా.
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

విద్యావ్యవస్థ బలోపేతానికి స్పష్టమైన ప్రణాళిక ఉన్న వ్యక్తిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్ననని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అసిస్టెంట్ ప్రొఫెషర్, డాక్టర్ ప్రసన్న హరికృష్ణ పెర్కోన్నారు. ఎమ్మెల్సీ నామినేషన్ల చివరి సోమవారం పట్టభద్రులు, నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, యువత, మద్దతుదారు, వివిధ సంఘాల నాయకులు వెంట రాగా మరో మూడు సెట్ల నామినేషన్లను కరీంనగర్లో ఆయన దాఖలు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద మీడియా పాయింట్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ విద్యావేత్తగా మీ ముందుకు వస్తున్న తనను మీలో ఒక్కడిగా ఆదరించాలన్నారు. పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉండి, 19 సంవత్సరాల ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి వారికి తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ఈ ఎన్నికల బరిలో నిలిచానన్నారు. విద్యావ్యవస్థను వ్యాపారంగా చేసుకుని విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన వారు ఇప్పుడు నీతి సూత్రాలు వల్లించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పట్టభద్రులు వాస్తవాలు గమనించి సరైన వారికే అవకాశం ఇవ్వాలన్నారు. విద్యావేత్తగా, అసిస్టెంట్ ప్రొఫెసర్గా విద్యరంగా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తించి మీ ఇంటి బిడ్డగా ఆదరించి, అభిమానించి ఆశీర్వదించి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

# మనోవికాస పాఠశాలకు బస్సు అందజేత




■ ఆధునీకరించిన డివిజనల్ కార్యాలయం ప్రారంభం



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
జీవిత బీమా సంస్థ ఎల్ఐసి తన సామాజిక బాధ్యతల్లో భాగంగా గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ పథకం కింద మనోవైకల్యం కలిగిన వ్యక్తుల శ్రేయస్సు కోసం ఏర్పడిన సంఘం పమెన్క్యాప్ ఆధ్వర్యంలో కరీంనగర్లో నడుస్తున్న మనోవికాస్ ప్రత్యేక పాఠశాలకు 24 లక్షల విలువచేసే 32 సీట్ల బస్సును స్థానిక డివిజనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో దక్షిణ మధ్య జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ అందజేశారు. అనంతరం ఆధునీకరించిన డివిజనల్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. 2006 సంవత్సరంలో ఏర్పాటుచేసిన గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ కార్యక్రమం కింద సామాజిక ప్రయోజనం చేకూరే అనేక కార్యక్రమాల్ని ఎల్ఐసి నిర్వర్తిస్తోందన్నారు. స్వచ్ఛంద సంస్థ ఇన్చార్జి పరమేశ్వర్ మాట్లాడుతూ 1988లో కేవలం ఐదుగురు తల్లిదండ్రులతో ఏర్పడిన నాటి నుండి లాభాపేక్ష లేకుండా నడుస్తున్న మనోవికాస పాఠశాల వృత్తి విద్య కేంద్రం నేడు 45 మంది పిల్లలకు ఆశ్రయమిస్తుం దని 23 మంది ఉపాధ్యాయులతో నడుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్ వీ ప్రసాదరావు మాట్లాడుతూ కార్యాలయ ఆధునీకరణను అత్యంత వేగవంతంగా పూర్తిచేసి ఉద్యోగులకు అందుబాటులోకి తెచ్చిన జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ గారికి, చీఫ్ ఇంజనీర్ స్వామి గారికి, కార్యాలయ ఇంజనీర్ శేషు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మార్కెటింగ్ మేనేజర్ ఎం ఆర్ కె శ్రీనివాస్ సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా క్లాస్ వన్ అధికారుల సంఘం నాయకులు రాజేందర్ శ్రీహర్ష, వికాసాది కారుల సంఘం నాయకులు వాసుదేవరెడ్డి కమలాకర్, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామ్మోహన్రావు వామన్ రావు సూర్య కళ బసవేశ్వర్ అనుపమ శ్రీలత , ఓబీసీ సంఘం నాయకులు రవీందర్ సత్తయ్య, సి ఎస్ టి సంక్షేమ సంఘం నాయకులు సుభాష్ కుమార్ హరి, మేనేజర్లు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత..

■ రవీందర్ సింగ్ ఆగ్రహం...

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అభ్యర్థి వెంట మంత్రుల కాన్వాయ్ కూడా కలెక్టరేట్ లోనికి అనుమతించడాన్ని బ్దీర్ఎస్ నేత సర్దార్ రవీందర్ సింగ్ తప్పుపట్టారు. ఈ సందర్భంగా పోలీసులకు, రవీందర్ సింగ్ మద్దతుదారులకు మధ్య తోపులాట జరిగింది. అభ్యర్థి వెంట ఇతరులను అనుమతించని పోలీసులు నరేందర్ రెడ్డి వెంట భారీగా తరలిరావడాన్ని రవీందర్ సింగ్ తప్పుపట్టారు. ఒకవైపు నినాదాలు కొనసాగుతుండగానే మరోవైపు మంత్రుల, ఎమ్మెల్యేలు వారి మధ్య నుంచే లోనికి పంపించడానికి పోలీసులకు కష్టతరమైంది. అయితే కాన్వాయ్ ని లోనికి అనుమతించడంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ సింగ్ మండిపడ్డారు. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమన్నారు. పోలీసులు మంత్రులకు ఎర్ర తివాచీ పరిచినట్టుగా ఉందన్నారు. కాన్వాయ్ వాహనాలు హారన్లు, సైర్లను మోగిస్తున్నా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇది పూర్తిగా ఎన్నికల ఉల్లంఘన అని స్పష్టం చేశారు. ప్రజల సమక్షంలోనే ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారని బయటపడిందన్నారు. లోనికి వెళ్ళిన మంత్రులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వంద మీటర్ల దూరం నడిచి వెళ్ళి నామినేషన్ దాఖలు చేయాలని నిబంధన ఉన్నా ఇక్కడ అమలు జరగలేదన్నారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు. అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మంత్రులకు ఒక న్యాయం .. మరొకరికి మరో న్యాయమా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.



# సర్వే చేసి బీసీలకు అన్యాయం చేస్తారా ?



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
కుల గణన సర్వే చేసి బీసీలకు అన్యాయం చేస్తారా... అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏన్నం ప్రకాశ్ ప్రశ్నించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గీతా భవన్ లో సోమవారం ముఖ్య నేతలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా రాష్ట్ర సహా ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే బీసీ సమాజానికి తీవ్ర అన్యాయం చేసేలా ఉందనీ, సర్వేలో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేశ్ చారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్, బండారి మల్లయ్య, నల్లవెల్లి రవి పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డికి పట్టభద్రులు అండగా నిలవాలి..

■ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)
ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నరేందర్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు పడేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపునకు తన శాయశక్తుల అహర్నిశలు పాటుపడతానని పేర్కొన్నారు.



సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ విద్యావేత్త విద్యా వ్యవస్థ పై పట్టు కలిగిన నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పట్టం కట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగ సమస్య, పట్టభద్రులు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పట్టభద్రులంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను అవసరానికి వాడుకొని వదిలేశారని మండిపడ్డారు. అలాగే బిజెపి నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు రాగానే బీఆర్ఎస్, బిజెపి నేతలు కొత్త కొత్త హామీలు ఇస్తూ పట్టభద్రులపై తెగ ప్రేమ ఉలకబోస్తున్నారని పేర్కొన్నారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. బీఆర్ఎస్, బిజెపి మోసపూరిత హామీలను, ప్రకటనలను నిరుద్యోగులు, పట్టభద్రులు నమ్మవద్దని వెలిచాల రాజేందర్ రావు సూచించారు.

# ఉపాధ్యాయుల తరుపున ప్రశ్నించే గొంతుకను

- బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానని, కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి మల్క కొంరయ్య అన్నారు. సోమవారం కరీంనగర్ పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు. అనంతరం ఎస్ బీ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్



ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటి, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అవకాశం కల్పించాలని కోరారు.. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ ప్రభాకర్ తపస్ రాష్ట్ర అధ్యక్షులు అనంతరావు, ప్రధాన కార్యదర్శి సురేష్, నాయకులు పోలి సత్యనారాయణ నరేంద్ర రావు కృష్ణవేణి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలని, బీజేపీ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట బీజేపీశాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానికంగా ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ సమస్యలను గాలికి వదిలేసిం దన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, బింగి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాసాగర్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేంద ర్, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బత్తిని నరేష్,బైరెడ్డి రమణారెడ్డి, తూర్పాటి రాజు, ర్యాకం శ్రీనివాస్,జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, మాజీ మండల అధ్యక్షులు జీడి మల్లేష్, రామిడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ బిజెపి లక్ష్యం



**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్కా విశ్వాస్ , సబ్కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ నినాదం, లక్ష్యంతో పనిచేస్తుందని, కాంగ్రెస్ మాత్రం బీసీ హిందు, బీసీ ముస్లిం ల పేరిట విడగొట్టే మత రాజకీయాలు చేస్తుందని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మండిపడ్డారు. సోమవారం కరీంనగర్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మొదటి నుండి మత రాజకీయాలపై ఆధారపడిందని, అందుకే మైనార్టీలను ఓటు బ్యాంకుగా మలుచుకోవడానికి అనేక రాజకీయాలు చేసిందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు, నేడు కులగనన పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హిందూ బీసీ, ముస్లిం బీసీ లు పనికిమాలిన రాజకీయ అడుగుల్లో భాగమేనన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అనే కొత్త పదాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు తీసుకువచ్చి హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు. కనీసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మైనార్టీ లకు ఏ లాంటి ప్రాధాన్యత లేదని కనీసం మైనార్టీ మంత్రి కూడా లేదని విమర్శిం చారు. మతాలను, కులాలను అడ్డు ఎట్టుకొని రాజకీయం చేసే అలవాటు కాంగ్రెస్కే ఉందని , బిజెపి స్టేట్ ఫార్వర్డ్ గా ఉంటుందని , అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, జిల్లా అధ్యక్షుడు సమీపరివేజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ సమ్యుల్లా అహ్మద్, సయ్యద్ షహీదాద్, మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షదాబ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ మేళా 5 కె రన్...

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన స్వదేశీ మేళా ప్రోగ్రాం విజయవంతం చేయాలని సోమవారంపట్టణంలో నిర్వహించిన 5 కె రన్ దిగ్విజయంగా సాగింది. ఈ ర్యాలీ ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ , కోర్టు సర్కిల్ , ఐబి చౌరస్తా, గీత భవన్ , ప్రతిమ మల్టీప్లెక్స్ , కలెక్టరేట్ నుండి అంబేద్కర్ స్టేడియం వరకు కొనసాగింది. సుమారుగా 1400 మంది ర్యాలీలో పాల్గొన్నారు. ముఖ్య వక్తగా హాజరైన పిటిసి ప్రిన్సిపాల్, ఎస్పీ పోలీస్ శ్రీనివాస్ సుంకరి మాట్లాడుతూ స్వదేశీ మేళాను సక్సెస్ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. స్వదేశీ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి కంపెనీలు కూడా ఇక్కడ స్టాళ్లు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు , ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. కిషన్ జి, స్వదేశీ



మేళా బాధ్యులు చెలిమెడ రాజేశ్వరరావు, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిఏ ముక్క హరీష్ బాబు, మాధవరావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పనులు బంద్ చేసిన విశ్వబ్రాహ్మణులు



**(హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్)**

తమకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో విశ్వబ్రాహ్మణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు పని రేట్ల పెంపుదల గురించి పనులు బంద్ చేస్తున్నామని విశ్వబ్రాహ్మణులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల పరిస్థితుల్లో ఎటువంటి మార్పు జరగలేదన్నారు. నేడు కార్పొరేట్ సంస్థల దాటికి పనులు లేక విశ్వబ్రాహ్మణుల పరిస్థితి చిద్రమైపోయిందన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇటువంటి పరిస్థితి దాపురించిందని జనాభా నిష్పత్తి ప్రకారం తమకు రావాల్సిన నిధులు, నియామకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు.

## గాలిపెల్లి కుమార్‌కు నంది పురస్కారం



**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

హైదరాబాద్ లోని చిక్కడపల్లిలో గల త్యాగరాయ గాన సభలో అంతర్జాతీయ ఐఎస్ఓ గుర్తింపు పొందిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సీఈఓ డా.యూ వీ రత్నం, ప్రోగ్రామ్ డైరెక్టర్ డా. ధనాని ఉషారాణి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నంది అవార్డు, అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డుకు ఎంపికైన వారికి ఆదివారం నంది పురస్కారాలు అందజేశారు. సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్ కు సమాజ సేవకు నిర్వాహకులు. బంగారు నంది అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఎంతోఅంగరంగ వైభోగంగా, సంగీత విభావరి నిర్వహిస్తూ ఈ అవార్డులు పెద్దలచే ఇప్పించడంఆనందంగాఉందన్నారు.

## వైస్ ప్రెసిడెంట్‌గా కే రఘువీర్ రెడ్డి

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

అజ్మీర్ లో జరుగుతున్న నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ 19వ అఖిలభారత సమావేశాల్లో కరీంనగర్ ఎల్ఐసి డివిజన్ ఆఫీసులో పనిచేస్తున్న కే రఘువీర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ గా ఎంపికయ్యారు. 2025-28 సంవత్సరాలకు మూడేళ్ల పదవీ కాలానికి ఆయన ఎంపికయ్యారు. ప్రస్తుతం కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడి గా పనిచేస్తున్న రఘువీర్ రెడ్డి గతంలో జోనల్ బాధ్యుడిగా, అఖిల భారత స్పెషల్ ఇన్వైటీ గా యూనియన్ లో బాధ్యతలు నిర్వహించారు. కరీంనగర్ డివిజన్ ప్రతినిధులు మాడిశెట్టి గోపాల్, కె నారాయణ, రవీంద్రాచారి, నరసయ్య, రాంప్రసాద్, నరేందర్, పోచయ్య, అనిల్, విశ్వేశ్వర్, శ్రీనివాస్ తదితరులు హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు.





# బ్రహ్మాండోత్సవం..

- తొమ్మిది రథాలపై శ్రీమన్నారాయనుడి వైభోగం
- శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వర్ణ రథంపై ఊరేగిన సర్వాంతర్యామి
- మార్మోగిన గోవింద నామ స్మరణ
- కళార్చనతో కళాకారుల నీరాజనాలు
- పులకించిన భక్తజనం.



**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**
సంధ్య వేళ చల్లటి గాలుల మధ్య తొమ్మిది వాహనాలు వెంట తరలిరాగా కరీంనగర్‌లోని మార్కెట్ రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం పుట్టపు రాణులైన శ్రీదేవి, భూదేవి సమేతంగా సర్వాలంకరణ భూషితుడైన శ్రీనివాసుడు నగర వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశాడు. దేవదేవుని దివ్య మంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు దివ్యానుభూతిని పొందగా ఆయన భక్తులను కటాక్షించారు. శ్రీవారి వాహనాలైన శేష, చంద్ర, సూర్య, కల్పావృక్ష, గజ, గరుడ, సింహ, అశ్వ, హనుమద్వా వాహనాలలో పదాతి దళాలు వెంటరాగా గౌరుగోలు, తిరుచూర్నాల్, సన్నాయిడోలు మంగళ వాయిద్యాలు, బ్యాండ్ మేళం, భజనలు, కోలాటాలు, బోనాలు, బంజారా నృత్యాలు, గుస్సాడి నృత్యాలు, సంప్రదాయ నృత్యాలు, రెండు వేల మంది కళాకారుల వివిధ కళాప్రదర్శనలు, హరిదాసులు, చిడతల రామాణం, ఓగ్గోడొలు నృత్యాలు, అఖండ నామ సంకీర్తనల మధ్య వైకుంఠపతి రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ రథోత్సవంలో శ్రీవారి రాజసం ఉట్టిపడగా సుగంధ పరిమళ పుష్పాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వివిధ జిల్లాల నుండి వచ్చిన కళాకారులు కళార్చన చేస్తూ పునీతులయ్యారు. కళాబృందాలు విచిత్ర వేషాధారణలతో ఇచ్చిన కళా ప్రదర్శనలు, విన్యాసాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. రథయాత్ర అత్యంత వైభవంగా సాగగా నింగిలో బాణాసంచా వెలుగులు విరజిమ్మాయి. ఈ రథయాత్ర మార్క్ ఫెడ్ మైదానం నుండి ప్రారంభమై బ్రహ్మోత్సవాల ప్రాంగణమైన వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు సాగింది.





# అమృత్ మిత్రను విజయవంతం చేయాలి



**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**
మహిళల స్వాలంబన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అమృత్ మిత్ర పథకాన్ని మహిళా స్వయం సహాయక సంఘాలు విజయవంతం చేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం రోజు మహిళా సంఘ సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం కింద ప్రారంభం చేసిన అమృత్ మిత్ర ప్రాజెక్టు మార్గదర్శకాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ఖాధర్, మెప్మా పీడి వేణుమాదవ రెడ్డి, డీఎంసీ శ్రీవాణీ, టీఎంసీ అనిత, సీవో లు ఐదు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**ఆస్తి పన్నులు వంద శాతం వసూలు చేయాలి**

ఆస్తి పన్నులు వంద శాతం వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వార్డు ఆఫీసర్లను ఆదేశించారు. కమిషనర్ సోమవారం రోజు నగరంలోని పలు డివిజన్ లలో పర్యటించారు. ఇంటి పన్నుల వసూళ్ల ప్రకియను పరిశీలించారు. పలు ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లతో స్వయంగా అసెస్మెంట్లు ప్రకారం పన్నుల వివరాలను పరిశీలించి... ఆస్తి పన్నుల వసూలు ప్రక్రియ పై వార్డు ఆఫీసర్లు, సపోర్టింగ్ ఉద్యోగులకు సలహాలతో కూడిన ఆదేశాలు జారీ చేశారు.

# మళ్లీ శాస్త్రీయంగా రీసర్వే చేయాలి




**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**
సమగ్ర కుటుంబ కుల సర్వే పారదర్శకంగా, శాస్త్రీయంగా జరుగలేదని, మళ్లీ శాస్త్రీయంగా నిర్వహించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పొలాస నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన బీసీ నేతల సమావేశం లో ఆయన మాట్లాడారు.
జిల్లా బీసీ సాధికారిత సంఘం కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ గా కందుకూరి రామాగౌడ్‌ను నియమించామన్నారు. జిల్లా సమన్వయ కమిటీ పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షుడు, గాజుల బాలయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల శేఖర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి , తార జిల్లా మహిళ అధ్యక్షురాలు, పడిగెల మానస జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్, మెరుగు జల జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి, ఆంకారపు మహేష్ జిల్లా యువత అధ్యక్షులు, గుజ్జె శివరాం జిల్లా యువత ప్రధాన కార్యదర్శి , తూపుకారి సత్తయ్య పట్టణ అధ్యక్షులు ఇల్లందుల వెంకటేష్ పలువురు సమన్వయ కమిటీ లో ఉంటారని నరేందర్ తెలిపారు.

# దళిత బహుజన గొంతుకను వినిపిస్తా..

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**
దళిత బహుజన మైనార్టీ సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుక శాసన మండలి లో వినిపించడం కోసమే పట్టభద్ధుల ఎమ్మెల్సీ గా నామినేషన్ దాఖలు చేసిన అని సర్దార్ రణధీర్ సింగ్ రాణా అన్నారు. ప్రస్తుతం సర్దార్ రణధీర్ సింగ్ రాణా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా మరియు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ కార్యాలయంలో పట్టబద్ధుల ఎమ్మెల్సీగా నామినేషన్ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ



అగ్రకులాల్లో పేదలు వివక్షకు గురవుతున్నారని మండిపడ్డారు. నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారందరికీ ఫ్రీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని అన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**
అణగారిన వర్గాల మద్దతు ద్వారా ఎమ్మెల్సీ అభ్యర్థి గా నామినేషన్ వేసిన కృష్ణ పల్లి రాజేశుడికి పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ధర్మ టీచర్స్ యూనిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పడు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇప్పటివరకు ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో అభ్యర్థులుగా అగ్రవర్ణ కులాలకు చెందిన వారే నిలబడి గెలిచి ప్రభుత్వాలకు సరెండర్ అవుతూ ఎక్కడి సమస్యలను అక్కడికే వదిలేశారన్నారు. పట్టభద్రులందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు లింగమల్లు యాదవ్, అశోక్, రమేష్ ఉపేందర్, రాజు, నాయకులు పాల్గొన్నారు.



# పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

**కరీంనగర్ ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులను ఈ నెల 24వ తేదీ లోపు చర్చలకు పిలిచి, మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ %ఃడ%ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బండారి శేఖర్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆస్పత్రి సూపరిండెంట్ వీరారెడ్డిని కలిసి సమ్మె నోటీసును అందించారు. కార్యక్రమంలో అరుణ్ కళావతి రాజు నరేష్ తో పాటు మరి కొందరు కార్మికులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో, రోడ్ల పై
వ్యర్థాలను వేయడం మానేందాం



డెంగ్యూ
మలేరియా
వ్యాధులను నివారిద్దాం

Helpline :
9985 104 108

FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE

Behind Civil Hospital, **Karimnagar**